

8 పేజీలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 05 డిసెంబర్ 2023 | www.navatelangana.com



పత్తికి ధరేది?

మిగతా 2లో..

- పత్తికి గిట్టుబాటు ధర పడిపోతున్నదని ఆందోళన
- రైతుల ఆశలు అడియాసలు
- పట్టించుకోని అధికారులు
- నష్టపోతున్నామని రైతుల ఆవేదన

నవ తెలంగాణ -గజ్వేల్

రోజురోజుకు తెల్ల బంగారం ధరలు పడిపోతున్నాయి. దీంతో తెల్లబంగారం పండించిన రైతుల ఆశలు అడియాశలు అవుతున్నాయి. గత సంవత్సరం ఈ సంవత్సరం ధరలకు రూ.2 వేలకుపైగా తేడా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు తల్లడిల్లుతున్నారు. సిద్దిపేట జిల్లాలో సుమారు లక్షా పదివేల ఎకరాల పత్తిని సాగు చేశారు. ఇందులో ఎక్కువగా దౌల్తాబాద్, గజ్వేల్, తొగుట కొండపాక, చేర్యాల, తదితర మండలాల్లో ఎక్కువగా సాగు చేశారు. అక్టోబర్ నెల చివరిలో క్రిమినల్ పత్తి ధర రూ.7,400 వరకు పలకగా ప్రస్తుతం రూ.6,700 ధర పలకడంతో రైతులు పెట్టుబడులు ఎలాల అని ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం డిసెంబర్లో సుమారు 9 వేల వరకు క్వింటాల్ ధర పలికిందని రైతులు గుర్తు చేస్తున్నారు. అంటే రూ.2 వేలు తగ్గిందని చెప్పాలి. ఈ సంవత్సరం మరింత పెరుగుతుందని రైతులు ఆశించినప్పటికీ నిరాశ పరుస్తుందని చెప్పాలి. ప్రైవేట్ మార్కెట్లో క్వింటాల్ ధర గరిష్టంగా రూ.6,700 ఉంది. రైతులు ప్రభుత్వం మద్దతు ధర రూ.7,020 విక్రయించేందుకు సీసీఐ వైపు వెళ్తున్నారు. పంట విస్తీర్ణ ఆన్లైన్లో లేకపోవడంతో పలువురు కౌలు రైతులు ఇతర పెద్ద రైతులు తప్పని పరిస్థితిలో ప్రైవేటు వ్యాపారకు పత్తిని విక్రయించుకుంటూ కష్టాలు నష్టాలు ఎదుర్కొంటున్నారు. చేతికి వచ్చే సమయంలో పత్తి ధర పడిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసింది. సీజన్ మొదట్లో మురిపించిన మరింత పెరిగిందని చాలామంది రైతులు పత్తిని ఇళ్లల్లో నిలువ చేసుకున్నారు. రైతుల అంచనాలు తలకిందులు చేస్తూ మార్కెట్లో ధర రోజుకి ఎంత పడిపోతూ వస్తుంది. దీంతో రైతులు పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని కన్నీరు పెడుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం ఇక్కడ చూపుతుందని వ్యాపారాలు రైతులకు మాయమాటలు చెబుతూ ముందుకు సాగుతున్నారు. గత నెలలో పత్తి సీడ్స్ గింజలు క్వింటాల్కు రూ రూ.3,850 పలికింది. ఇప్పుడు రూ.2,900 తక్కువగా విక్రయిస్తున్నారు. అలాగే 365 కిలోల బరువు ఉండే క్యాండిల్ బెల్ మొన్నటి వరకు రూ.72 వేలకు విక్రయించారు. ప్రస్తుతం రూ.65 వేలకు పడిపోయిందని ప్రైవేట్ వ్యాపారులు అంటున్నారు. దీని మూలంగానే పత్తి ధరలు రోజు రోజుకు పడిపోతున్నాయని రైతులకు వివరిస్తున్నారు. పత్తిని పంట చేరుకొని ఇంటికి తీసుకొచ్చి భద్రపరచుకుంటే అగ్ని ప్రమాదాలు బరివీడు తగ్గుకోవడం ఎలుకల బాధ చాలావరకు ఉంటుందని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఇప్పటివరకు సుమారు 1400 మంది రైతుల నుంచి ప్రైవేట్ వ్యాపారులు 8,300 మెట్రిక్ టన్నుల మాత్రం కొనుగోలు చేసే కొనుగోలు చేశారు. సిసిఐ 3,309 రైతుల నుంచి 4,733 మెట్రిన్ టన్నులు కొనుగోలు చేశారు. తెల్ల బంగారాన్ని

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

వ్యక్తి మృతి

నవతెలంగాణ నార్సింగి

మండల పరిధిలోని జాతీయ రహదారి 44పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ నెల రెండో తారీకున రెండు ప్రమాదాలు జరిగి ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మరువక ముందే ఈ ప్రమాదం జరగడంతో స్థానికులు దిగ్భ్రాంతి చెందుతున్నారు. ఈ మూడు ప్రమాదాలు జాతీయ రహదారి 44 పై 3 కిలోమీటర్ల పరిధిలో జరగడం విశేషం. సోమవారం జరిగిన ప్రమాద వివరాలను నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ వివరించారు. నార్సింగి పట్టణం వడ్డెర కాలనీకి చెందిన గండికోట యాదగిరి(45) తండ్రి చంద్రయ్య, ఇతనికి భార్య ఒక కూతురు ఉన్నారు. యాదగిరి కుల వృత్తి అయిన వడ్డెర పనులను చేస్తూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. యాదగిరి నార్సింగిలోని రైస్ మిల్లులో తన వడ్లను పట్టేందుకు పెట్టాడు. వడ్లు పట్టే సమయం ఆరా తీయడం కోసం తన ద్విచక్ర వాహనంపై మిల్లుకు బయలుదేరాడు. ఈ క్రమంలో పట్టణ శివారులోని ఎల్లమ్మ దేవాలయం వద్దకు రాగానే వెనుక వైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీ కొట్టి అతని తల పైనుంచి వెళ్లింది. దీంతో యాదగిరి




అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గజ్వేల్‌లో సెంట్‌మెంట్‌కు బ్రేక్

- ఇక్కడ గెలుపొందిన పార్టీనే అధికారంలోకి
- 1957 నుంచి 2018 వరకు కొనసాగిన పరంపర
- 2023లో ఆ సెంటిమెంట్‌కు బ్రేక్ వేసిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆర్ గెలిచినా..
- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ



మిగతా 2లో..

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఏ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని సెంటిమెంట్ 50 సంవత్సరాలుగా కొనసాగుతూ వచ్చింది. 2023 ఫలితం మాత్రం గజ్వేల్ లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గెలిచినప్పటికీ ఆ పార్టీ అధికారంలోకి రాలేకపోయింది. గజ్వేల్‌లో బీఆర్ఎస్ గెలుపొందగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి గజ్వేల్ సెంటిమెంట్‌కు అడ్డం తిరిగిన హస్తంగా మారింది. గజ్వేల్ అసెంబ్లీ నుంచి ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఏ పార్టీ అభ్యర్థి గెలిచిన 2018 వరకు అధికారంలోనే ఉన్నారు. 2023లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపొందినప్పటికీ ప్రభుత్వం ఏర్పాటు చేసే స్థానాలు దక్కలేకపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా గజ్వేల్ నుంచి కేసీఆర్ పోటీ చేసే విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 2018 ఎన్నికల్లో గెలిచి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి స్థానాన్ని దక్కించుకున్నారు. ఇక ఈసారి కామారెడ్డి నుంచి పూర్తిస్థాయిలో దిగినందుకే నిర్ణయించుకునా, స్థానిక నేతల కోరిక మేరకే గజ్వేల్ ,కామారెడ్డిలో పోటీకి దిగారు. ప్రస్తుతం ఎన్నికల తో కలిపి ఉప ఎన్నికలతో సహా ఇప్పటివరకు 17 సార్లు ఎన్నికలు జరిగితే 15 ఎన్నికల్లో ఏ పార్టీ గెలిస్తే అదే

ఎమ్మెల్యే దామోదర్‌ను కలిసిన జోగిపేట కౌన్సిలర్లు



నవతెలంగాణ జోగిపేట
అందోలు ఎమ్మెల్యేగా ఎన్నికైన దామోదర రాజనర్సింహను సోమవారం హైదరాబాదులోని గాంధీభవంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జోగిపేట కౌన్సిలర్ ఎస్. సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు రంగ సురేష్, కోరబోయిన నాగరాజు, దుర్గేష్, చందర్, కో ఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ తదితరులు ఆయనను కలిశారు.

ఎమ్మెల్యే సునీతారెడ్డికి అభినందనలు

నవతెలంగాణ - గుమ్మడిదల
నర్సాపూర్ నియో జకవర్గ ఎమ్మెల్యే గా విజయం సాధిం చిన వాకిటి సునీతా లక్ష్మారెడ్డికి మెదక్ జిల్లా శివంపేట మండలం స్వగ్రామ గోమా రం ఇంటి వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛం అం దజేసి గుమ్మ డిదల ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఫలితం తో ప్రజలకు సేవ చేసే వారికే పట్టం కట్టారని కొనియాడారు.



పత్తికి ధరేది?

(మొదటి పేజీ తరువాయి)



నమ్ముకున్న రైతులు ఇప్పుడు తెల్లబోతున్నమని ఆవేదన చెందుతున్నారు. సిద్దిపేట జిల్లాలోని తెల్ల బంగారం సాగు రైతులు మొగు చూపుతుంటారు. గత సంవత్సరంలో పెరిగిన ధరల మూలంగానే ఈ సంవత్సరంలో పత్తి పంట సాగు చేశారు. గజ్వేల్ ప్రాంతంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు రైతులను నిలువుగా దోచుకుంటున్నారని పలు రైతులు అభిప్రాయపడ్డారు. ఓ పక్క ఎన్నికలు మరోపక్క పత్తి పంటలు ఏరి విక్రయించులు జరుగుతున్నాయి. ఎన్నికల హడావుడిలో మార్కెట్ అధికారులు పర్యవేక్షణకు సమయం లేకపోవడంతో పత్తి రైతులు నష్టపోతున్నారు.

గజ్వేల్‌లో సెంటిమెంట్‌కు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ఈ సెంటిమెంట్ ను నమ్మి తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి 2014 ఎన్నికలో గజ్వేల్ ని ఎంచుకున్నట్లు స్వయానా కేసీఆరే వెల్లడించారు. 1957 నుంచి ఈ సెంటిమెంట్ ప్రారంభమైంది. 1957లో ద్వీసభ్య నియోజకవర్గం ఉన్న గజ్వేల్ నుంచి ఆర్, నరసింహ రెడ్డి, జేబి ముత్యాలు రావు గెలుపొందారు. కాంగ్రెస్ చెందిన నర్సింహారెడ్డి ఎన్నికల పోవడంతో నిర్వహించిన ఉప ఎన్నికల్లో ఆయన తిరిగి విజయం సాధించారు. అప్పట్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 1962లో కాంగ్రెస్ నాయకులు సైదయ్య స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్లో చేరారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 1978లో వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా సైదయ్య రావడం కాంగ్రెస్ పార్టీ అధికారం రావడం కొనసాగింది. 1983లో అల్లం సాయిలు స్వతంత్ర అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై విజయం సాధించారు. అదే గుర్తుతో ఎన్టీ రామారావు పార్టీ పెట్టి విజయం సాధించడంతో అల్లం సాయిలు అదే పార్టీలో చేరారు. అప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ నుండి 1989, 2004 ఎన్నికల్లో గజ్వేల్ నుండి మాజీ మంత్రి గీతారెడ్డి మంత్రి అయ్యారు. 2009లో సైతం నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం అధికారంకు వచ్చింది. 1985, 1994, 1999 ఎన్నికల్లో గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి టిడిపి అభ్యర్థులు సంజీవరావు రెండు పర్యాయాలు, డాక్టర్ విజయ రామారావు ఒక పర్యాయం గెలిచి అధికారంలోనే ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2014 18 ఎన్నికల తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2014 , 18 ఎన్నికల్లో సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ గెలిచి ప్రభుత్వము ఏర్పాటు చేసుకున్నారు. 2023లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కేసిఆర్ గెలిచినప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వచ్చింది.

గడువు ముగిసినా పూర్తికాని బీటీ రోడ్డు నిర్మాణం

- ధర్మారం బల్వంతాపుర్ రోడ్డు దుస్థితి
- పత్తా లేని కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు



నవ తెలంగాణ- దుబ్బాక
దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని మిరుదొడ్డి మండలం ధర్మారం నుంచి దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి 4, 5 వార్డుల మీదుగా దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్ గ్రామం వరకు రూ.4.71 కోట్ల వ్యయంతో 'ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన' కింద కేంద్ర నిధులతో ఏడు కిలోమీటర్ల రోడ్డు పనులను చేపట్టారు. గడువు ముగిసినప్పటికీ బీటీ రోడ్లు నిర్మాణం పూర్తి చేయకుండానే అసంపూర్తిగానే మధ్యలో వదిలేశారు. రోడ్డు టెండర్ పట్టుకున్న కాంట్రాక్టర్ పత్తా లేకుండా పోయారు. 2021లో జిల్లా మంత్రి తన్నీరు హరీశ్‌రావు పనులు ప్రారంభించగా 2023 జూన్ లో పనులు పూర్తి కావాలని నిబంధనలు ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ అసంపూర్తిగా రోడ్డు నిర్మాణం చేసి మధ్యలోనే ఆపేసాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. దుంపలపల్లి ఐదో వార్డ్ చెరువు కట్ట నుండి నాలుగో వార్డ్ ఎస్సీ కాలనీ వరకు సుమారు 'రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు' నిర్మాణం వేయకుండా మధ్యలోనే పనులను ఆపేశారు. చెరువు కట్ట మత్తడి వద్ద సుమారు 20 మీటర్ల మేర కల్వర్టు నిర్మాణం, ఇతర పనులు చేయకుండా అలాగే రోడ్డు వదిలేశారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మధ్యలో ఆగిన పనులను వెంటనే పూర్తి చేయించాలని దుంపలపల్లి వాసులు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు యాదవ్



నవతెలంగాణ-పుల్కల్
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పుల్కల్ మండలానికి చెందిన పార్టీ సీరియల్ నాయకులు పాండు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు అంతేకాకుండా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నిరుపేదల భూములను అన్యాక్రాంతంగా కబ్జాలు చేసిన చంటి క్రాంతి కిరణ్ కు ఈనెల 30న జరిగిన ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని ఆయన అన్నారు అంతేకాకుండా ఆందోల్ నియోజకవర్గం గత 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి అయిన దామోదర్ రాజనర్సింహ చేసిన అభివృద్ధి పనులే నేటికీ పుల్కల్ ఉమ్మడి మండలంలో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు కానీ ఇటీవల 10 సంవత్సరాల కాలం పాటు పాలించిన పాలకులు స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేశారే తప్ప ఏ ఒక్క గ్రామంలో అభివృద్ధి పనులు చేయకపోవడంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో అట్టి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని వారన్నారు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను త్వరితగతిన అమలు చేసి తీరుస్తామని వారన్నారు అంతేకాకుండా అక్రమంగా ప్రజాధనాన్ని దోచుకున్న నాయకుల ఆస్తులను విచారణ చేపట్టి వారిపై తగిన చర్యలు తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన అన్నారు ఏది ఏమైనా కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు చెంప దెబ్బ లాంటి తీర్పు ఇవ్వడం తమకు ఎంతో గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కేసీఆర్‌కు గెలుపు పత్రం అందజేత

నవ తెలంగాణ- గజ్వేల్
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం సిద్దిపేటలో జరిగిన ఓట్ల లెక్కింపులో గజ్వేల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ విజయం సాధించారు. గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ గెలుపొందిన ధ్రువీకర పత్రాన్ని ఆదివారం తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటె ప్రతాప్ తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డికి జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అందజేశారు. సోమవారం మర్కుక మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో మాజీమంత్రి హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

నవతెలంగాణ దుబ్బాక రూరల్
మండలంలోని 33 కెవి రఘోత్తంపల్లి ఫీడర్‌లో మర మ్మతుల కారణంగా మంగళ వారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని ఏఈ తెలిపారు. మరమ్మతుల కారణంగా మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట, మం డల పరిధిలోని ఆకారం, రఘో త్తంపల్లి, గోసన్ పల్లి, బొప్పాపూ ర్, ఎనగుర్తి గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కేసీఆర్ సమావేశం

నవతెలంగాణ-మర్కుక్
మండలంలోని ఎర్రవ ల్లిలో మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో సోమ వారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. సీఎల్పీ నాయకుడి ఎన్నిక, ప్రతిపక్షంలో అనుసరించాల్సిన బాధ్యతలపై చర్చించినట్లు తెలిసింది. పార్టీ గెలుపోటములపై ఆరా తీశారు. రానున్న రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన అంశాలపై చర్చించారు.

ఆత్మ కమిటీ చైర్మెన్ పదవికి రాజీనామా

- కేసిఆర్, హరిశన్నకు ముందుగా ప్రత్యేక కృతజ్ఞతలు
- ఆత్మ కమిటీ చైర్మెన్ గుండ రంగారెడ్డి

నవతెలంగాణ జగదేవపూర్
జగదేవపూర్ మండలానికి చెందిన ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మెన్ గుండ రంగారెడ్డి సోమవారం చైర్మెన్ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్, హరిశన్న ముందుగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో నాకు నామినేటెడ్ పదవి ఇచ్చి గౌరవించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రభుత్వం తరపున ప్రోటోకాల్ ఇచ్చారు, పార్టీ శ్రేణులతో రైతులతో కలిసి పనిచేసే అవకాశం ఇచ్చారు. ప్రభుత్వం మారినందున ప్రజల పక్షాన ఉంటాను. కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఎవరైనా తెలంగాణకు మేలుచేస్తే స్వాగతిస్తాము అని అన్నారు. ప్రజలకు ఇబ్బంది వస్తే వారి పక్షాన ప్రశ్నించడానికి వారి కొరకు పనిచేయడానికి, బిఅరెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను అని అన్నారు. ఇప్పుడీ వరకు నాకు సహ కారాన్ని అంది ంచిన నాయ కులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు.



నవతెలంగాణ 3
నమ్మిన తెలుగు దినపత్రిక
మెదక్
మంగళవారం | 05.12.2023 | www.navatelangana.com

నత్తనడకన రోడ్డు పనులు

- నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట నుంచి రోడ్డు సరిగ్గా లేకపోవడంతో.. దాదాపు పదేండ్ల నుంచి మండల పరిధిలోని నస్కల్, నందగోకుల్, నగరం, రాంపూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చల్మెడ గేటు నుంచి నందగోకుల్, నస్కల్, రాంపూర్ వరకు బీటీ రోడ్డు వేయాలని ఏడాది క్రితమే దాదాపు రూ.65 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసినప్పటికీ.. కాంట్రా క్టర్ల నిర్లక్ష్యంతో పనులు నత్తనడ కన సాగుతున్నాయని స్థానికు లు ఆరోపిస్తున్నారు. రోడ్డు లేకపోవడంతో ఆయా గ్రామా లకు బస్సు సౌకర్యం కూడా లేకుండా పోయిందని వాపోతు న్నారు. ఈ గ్రామాల ప్రజలకు ఏదైనా ఆపద వస్తే.. సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో ఆటోలు కూడా దొరకని దుస్థితి ఉన్నదన్నారు. ఓవైపు రోడ్డు పనులు నిర్లక్ష్యంగా జాప్యం చేస్తుండడంతో పాటు.. చేసిన పనుల్లోనూ కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. వేసిన రోడ్డు కూడా భవి ష్యత్తులో కుంగిపోయే ప్రమాదం ఉన్నదని ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు. పైగా రోడ్డును తక్కువ ఎత్తులో వేస్తున్నారని.. ఎత్తు పెంచాల్సిన అవసరం ఉన్నప్పటికీ పెంచడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి వెంటనే కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకొని.. నాణ్యమైన పనులు జరిగేలా చూడాలని కోరుతున్నారు.

పనుల్లో చాలా జాప్యం జరుగుతున్నది



నిజాంపేట నుంచి నస్కల్ వెళ్లే ఈ రోడ్డు పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నది. ఎప్పుడో పూర్తి కావాల్సిన రోడ్డు.. నేటికీ పూర్తి కాకపోవడం చాలా బాధా కరం. అంతేకాకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రో డ్డు వేస్తున్నారు. భవిష్యత్తులో రోడ్డు కుంగిపోయే ప్రమా దం ఉంది. ఈ రోడ్డు ఎత్తును పెంచి.. నాణ్యతతో కూడి న రోడ్డు వేయాలి. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి.

– కన్నాపురం బాగా గౌడ్, నిజాంపేట వాసి



ఏండ్లుగా సాగుతున్న రోడ్డు నిర్మాణ పనులు

ప్రజా తీర్పును శిరసావహిస్తాం..

- అధైర్య పడొద్దు.. ప్రజలకు అండగా నిలుద్దాం
- శ్రమించిన బీఆర్ఎస్ శ్రేణులకు కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజమని, ప్రజా తీర్పును శిరసావహిస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావే శంలో మాట్లాడుతూ.. 25 ఏండ్లుగా ఉద్యమంలో రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని, అధైర్య పడకుండా ముందుకు సాగినట్టు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఆడబిడ్డగా ఆదరించి సహక రించారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ చేదోడు వాదో డుగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాల్పంచుకుంటా నన్నారు. ఓటమిని గెలుపుగా భావిస్తూ ముందుకు వెళ్దామని కార్యకర్తలు, నాయకులు సూచించారు. బిఆర్ఎస్ శ్రేణులు అధైర్య పడకుండా ప్రజలకు అండగా నిల వాలన్నారు. ఎన్నికల్లో శ్రమించిన కార్యకర్తలు, నాయ కులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లి కార్జున్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే

- కార్యకర్తలు అధైర్యపడొద్దు..
- అండగా మేముంటాం
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. నర్సాపూర్‌లో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ నాయకులు భయభ్ర ాంతులకు గురిచేసి డబ్బులు, మద్యం పంచి గెలిచారని ఆరోపించారు. నర్సాపూర్‌లో నైతిక విజయం మాత్రం కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కార్యకర్తలు భయాందోళన పడాల్సిన అవసరంలేదని.. రాష్టంలో మన ప్రభుత్వమే ఏర్పడిందన్నారు. కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా.. అందుబాటులో ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. అధిక నిధులు తీసుకువచ్చి నర్సా పూర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సువాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నవీన్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా ,మల్లేశం, సుదర్శన్ గౌడ్, సురేష్ నాయక్ ,హంసి బాయి తదితరులు ఉన్నారు.





కాంగ్రెస్ కార్యకర్తలు అధైర్య పడొద్దు

- కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మల్లేశం గౌడ్

నవతెలంగాణ-కొల్చారం

నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి ఓడిపోయారని పార్టీ కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆ పార్టీ కొల్చారం మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్, ఆత్మ కమిటీ వైస్ చైర్మెన్ దేవన్నగారి శేఖర్‌లు అన్నారు. మండల కేంద్రమైన కొల్చారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ప్రభుత్వంలో రాజిరెడ్డికి సంబంధిత స్థానం దక్కుతుందన్నారు. అలాగే నియో జకవర్గంలో ఆవుల రాజిరెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఆయన నాయ కత్వంలో నెరవేర్చుకోనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అత్యధిక స్థానాలలో సర్పంచ్లు ఎంపీటీసీల ను గెలిపించుకొని.. కాంగ్రెస్ పార్టీనీ మండలంలో శక్తివంతం చేయడానికి పార్టీ కార్యకర్తలు నాయకులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో పనిచేయున న్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోవ ర్ధన్, వరిగుంతం సర్పంచ్ ఉమా శ్రీకాంత్, సీనియర్ నాయకులు కిష్టయ్య జయరాం రెడ్డి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి నాయకులు అక్రమ్, కొల్చారం సహకార సంఘం డైరెక్టర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తిలో కాంగ్రెస్ శ్రేణుల సమావేశం

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవ్గం నుంచి స్వల్ప తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి రాజిరెడ్డి ఓడిపోయినప్పటికీ.. నైతికంగా మాత్రం కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించిందన్నారు. రాష్ట్రంలో ఏకపక్షంగా ఫలితాలు వచ్చాయని.. ప్రజా ప్రభుత్వం ఏర్పడనుందన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దన్నారు. ఇంక ముందు జరగబోయే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా ఉండి.. సర్పంచులను, ఎంపీటీసీలను, జెడ్పీటీసీలను భారీ మెజార్టీతో గెలిపించుకుందా మన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం ఉండటంతో బస్టాండ్ చౌరస్తాలో టపాసులు పేల్చి.. సీట్లు పంచుకొని సంబరాలు నిర్వహించారు.

మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌కు శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ నియోజకవర్గం నుంచి 10,157 ఓట్ల మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావుకు నిజాంపేట మండల ఎంఎస్ఎస్ఓ ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ సోమవారం శుభాకా ంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెదక్ నుంచి విజయం సాధించిన యువ నాయకుడు రోహిత్‌రావు.. నిత్యం ప్రజల్లో ఉండి ఐదేండ్లలో ఎంతో అభివృద్ధి చేస్తారన్నారు. ఎలాంటి పదవి లేనప్పుడే అనేక సామా జిక సేవల్లో ముందుండి పాల్గొన్నారన్నారు. అలాంటిది ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇంకా ఎన్నో అలాంటి కార్యక్రమాలు చేపడుతారన్నారు. నిజాంపేట మండల ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తారని ఆకాంక్షించారు.

నవతెలంగాణ

పొన్నంను గెలిపించినందుకు ధన్యవాదాలు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య



నవతెలంగాణ-కోహెడ

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పొన్నం ప్రభాకర్‌ను గెలిపించిన ఓటర్లు, నేందుకు సహకరించిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజలకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలంతా అభివృద్ధి చేసే ఎమ్మెల్యేను గెలిపించేందుకు సహకరించారని తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించనుందన్నారు. కోహెడ మండలం నుండి 2614 ఓట్ల మెజార్టీ వచ్చినట్లు తెలిపారు. సీపీఐ నేతలు, యువకులు, విద్యావంతులు, మేధావులు, మహిళలు, ఉద్యోగ వ్యాపార వర్గాలు, సబ్బండ కులాల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద కుటుంబాలను ఆదుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని రానున్న రోజులలో మండలాన్ని ఎమ్మెల్యేగా గెలిచిన పొన్నం మరింత అభివృద్ధి చేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షుడు బస్వరాజు శంకర్, వింజపల్లి సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, నకిరెకొమ్ముల సర్పంచ్ వెల్దండి సతీశ్, వరికోలు ఎంపీటీసీ బోయిని నిర్మల జయరాజ్, వార్డు సభ్యులు వేల్పుల వెంకటస్వామి, మాజీ సర్పంచ్‌లు శెట్టి సుధాకర్, భీంరెడ్డి మల్లారెడ్డి, దొమ్మాట జగన్‌రెడ్డి, గొరిట్యాల లక్ష్మణ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు చింతకింది శంకర్, ఉపాధ్యాక్షుడు గూడ స్వామి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బీనవేని రాకేశ్, శివారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాక్షుడు రాచురి శ్రీనివాస్, కోఆర్డినేటర్ మహ్మద్ అబ్దుల్ రఫీ, నాయకులు చంద్రారెడ్డి, బండెల బాలకిషన్, రాగుల శ్రీనివాస్, చుక్క అశోక్, మంద కిష్టయ్య చెన్నారెడ్డి, ముంజ శ్రీనివాస్, తిరుమల్‌రావు, ముంజ తిరుపతి, గోవిందు రమేశ్, రాజిరెడ్డి, జాప రాజిరెడ్డి, మంద శ్రీపాల్, మనిదీప్, శ్రీనివాస్, డాక్టర్ రాజు, నక్క అనిల్, వివిధ గ్రామాల అధ్యక్షులు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అధినేత గెలిచినా.. అంతా నిరాశే

- - బీఆర్ఎస్ శ్రేణుల్లో నిరుత్సాహం



నవతెలంగాణ- గజ్వేల్

బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ నుంచి గెలుపొందినా... మూడోసారి అధికారం రాకపోవడంతో పార్టీ శ్రేణులు నిరాశకు గురయ్యారు. నాయకులు మధ్య అసంతృప్తి ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో వారందరిని మాజీ మంత్రి హరీష్ రావు ఏకతాటిపైకి తీసుకొచ్చి ఎన్నికల్లో అధినేతకు భారీ మెజార్టీ తీసుకొచ్చేలా చేశారు. ముఖ్యమంత్రి హెూదాలో తమ అభ్యర్థులకు గెలుపులకు కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా 96 ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు. తన న్యూ వర్గానికి కేవలం ఒకే ఒక రోజు కేటాయించారు. ఈ నేపథ్యంలో గజ్వేల్ లో కెసిఆర్ విజయానికి ఆ పార్టీ నేతలు కృషి చేశారు. గజ్వేల్ అసెంబ్లీ నుండి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, మరోవైపు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి బల్లులు నిలిచి ప్రత్యక్షంగా ప్రచారం పాల్గొన్నారు. వారు ముఖ్యమంత్రి పై చేసిన విమర్శలు రాష్ట్రవ్యాప్తంగా గజ్వేల్ ఫలితం పై ఉత్కంఠ గా ఉండగా ఆదివారం వెళ్ళ బడిన ఫలితం స్థానిక నాయకులకు కొంత తృప్తి ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికారం కోల్పో యి నిరాశగా ఉన్నారు. బిజెపి అభ్యర్థి బీసీ నినాదంతో, కాంగ్రెస్ అభ్యర్థి ఆరు గ్యారెంటీలతో ప్రచారాన్ని నిర్వహి ంచారు. కెసిఆర్ సూచనలు సలహాలు పాటిస్తూ హరీష్ రావు, గజ్వేల్ నేతలు ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్రీమెన్ ప్రతాప్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంధాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్లు జాంగిర్, మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు రాజమౌళి, రవీంద్ర గౌడ్ లను సమన్వయపరుస్తూ హరీష్ రావు ప్రచారాన్ని ముందుకు తీసుకుపోయారు. కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు గెలిస్తే గజ్వేల్ అభివృద్ధి కుంటుపడుతుందని ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ఆశతో ప్రజలకు హరీష్ రావు వివరించారు. గజ్వేల్ అసెంబ్లీ నుండి ఇతరులు గెలిస్తే కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులకు కనీసం సున్నం కూడా వేయలేని పరిస్థితి వస్తుందని ఆయన ప్రచారం చేశారు. ఈ విషయాన్ని ప్రజలు చర్చించుకుని కేసీఆర్ కు విజయాన్ని అందించారు. దీంతో కెసిఆర్ ను మూడోసారి గజ్వేల్ లో గెలిపించారు. ఇది ఇలా ఉండగా పార్టీ అధినేత గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి మ్యాజిక్ ఫిగర్ ను సాధించలేకపోయింది. దీంతో పార్టీ శ్రేణుల్లో నిరుత్సవం నెలకొన్నది.

కలెక్టర్, సీపీని కలిసిన టీఎన్జీవో నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించినందుకు టీఎన్జిఎస్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసినట్లు టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కోమండ విక్రమ్ రెడ్డి తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు, కౌంటింగ్ సమర్థవంతంగా నిర్వహించడంలో ఉద్యోగుల పాత్ర ఉందని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎక్కడా ఏ చిన్న ఫిర్యాదులు లేకుండా సమర్థవంతంగా పని చేశారని, ఉద్యోగులకు కలెక్టర్, పోలీస్ కమిషనర్ కృతజ్ఞతలు తెలిపినట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించినందుకు ఉద్యోగులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి, సత్యనారాయణ, నగేష్ , సుమన్, సాయి, శ్రీధర్, ఉపేందర్, శ్రీకాంత్, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మిన ప్రజలు

- ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

తెలంగాణ అభివృద్ధి ప్రదాత గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పేరును ప్రజలు సువర్ణ అక్షరాలతో లిఖించినా తక్కువే అవుతుందని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాటలు ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో అభివృద్ధి చేసిన ఘనత గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్‌కి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలను గెలిచిన వంద రోజుల్లో అమలు చేస్తానని హామీ ఇచ్చిందన్నారు. గజ్వేల్ ప్రజలు కేసీఆర్‌ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గజ్వేల్‌లో ఇంకా రూ.250 కోట్ల అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు, బాగా పని చేసిన కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ దాసరి అమరావతి, జెడ్పిటిసి పంగమల్లేశం, కౌన్సిలర్లు బబ్బురు రజిత, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, గంగిశెట్టి చందన రవీందర్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు, కర్ణాకర్ రెడ్డి,నవాజ్ మీరా, పండరీ రవీందర్ రావు, తిరుపతి రెడ్డి, పాల రమేష్ గౌడ్, గడియారం స్వామి చారి, ఏక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలు

- జగ్గారెడ్డి ఓటమి వెనుక ఓ అధికారి హస్తం
- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్



నవతెలంగాణ-సిద్దిపేట

'ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి, ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలు. సంగారెడ్డి నియోజకవర్గంలో జగ్గారెడ్డి ఓటమి వెనుక ఓ అధికారి హస్తం ఉంది' అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తామన్నారు. సంగారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన జగ్గారెడ్డి ఓటమి వెనుక ఓ అధికారి హస్తం ఉందని, ఇందుకు సంబంధించిన సాక్షాధారాలు బట్టబయలు చేస్తానని అన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ కి పరిమితం కాకుండా ప్రజల వద్దకు రావాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షులు మజార్ మల్లిక్, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదరి మధు, సిద్దిపేట పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు బైరి సాయి, అయ్యుబ్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

పొన్నం ప్రభాకర్ గెలుపులో సీపీఐ పాత్ర కీలకం

- ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యేగా పొన్నం ప్రభాకర్ గెలవడంలో సీపీఐ పాత్ర కీలకమని, పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం సీపీఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు అహర్నిశలు కృషి చేయడం వల్లే గెలిచారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మంద పవన్ మాట్లాడుతూ హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్ గెలవడం ఆనందకరమన్నారు. ఆయనను గెలిపించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.. హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాడని, గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగానికి న్యాయం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అహంకారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, తెలంగాణలో ప్రజాస్వామ్యం గెలిచిందని, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడానికి సీపీఐగా కాంగ్రెస్ ప్రభుత్వంలో తమ వంతు పాత్ర కచ్చితంగా వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు గడిపె మల్లేష్, నాగెల్లి లక్ష్మారెడ్డి, ముంజ గోపి, కార్యవర్గ సభ్యులు జాగిరి సత్యనారాయణ, కొయ్యడ సృజన్ కుమార్, యెడల వనేశ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు యాద పద్మ, కౌన్సిల్ సభ్యులు కొయ్యడ కొమురయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, ఎగ్గొజు సుదర్శన చారి, బొజ్జపురి రాజు, పొదిల కుమారస్వామి, నెలవేని స్వప్న, మాడిశెట్టి శ్రీధర్, గాంబిరపు మధు, బైరగొని శ్రీను, అక్బర్, పుదరి రఘుపతి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో మాక్ పార్లమెంట్



నవ తెలంగాణ - సిద్దిపేట

పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాల రంగధాంపల్లి శాఖలో ఎస్‌బ్యాచ్ విభాగంలో చదువుతున్న విద్యార్థులు సోమవారం మాక్ పార్లమెంట్ నిర్వహించారు. విద్యార్థులు పార్లమెంట్ సభ్యులుగా, స్పీకర్‌గా ఎన్నుకొని బిల్లులు పాస్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ పార్లమెంటు , అసెంబ్లీ నిర్వహణ గురించి విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించాలనీ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎస్ బ్యాచ్ ప్రోగ్రాం లో ప్రతి వారము ఒక ఆక్టివిటీ నిర్వహించడం జరుగుతుందనీ, ఈ ఆక్టివిటీలలో భాగంగా ఈ వారం మాక్ పార్లమెంటు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్లు శ్రీధర్, శ్రీవిద్య, కోఆర్డినేటర్ నాయుడులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇన్చార్జి అశోక్, ఎస్ బ్యాచ్ ఇన్చార్జి హనుమాన్, ప్రైమరీ ఇన్చార్జ్ మహాలక్ష్మి ,ప్రి ప్రైమరీ ఇన్చార్జ్ సరిత పాల్గొన్నారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహెూత్సవ ఉత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం పుట్టమన్ను తేవటం, గంగ తెప్ప కార్యక్రమాలను బైండ్ల, పంబాల వాళ్ల జమిడిక మోతలతో, శివసత్తుల ఆట పాటలతో అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. అనంతరం గౌడ సంఘం అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులున్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య



నవతెలంగాణ-మర్కుక్

శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఓడినంత మాత్రాన పార్టీ కార్యకర్తలు అధైర్య పడొద్దని కోరారు. 2014, 2018లో ప్రజలు మనకు అవకాశం ఇచ్చారని, 10 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడుతూ అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు గెలిపించేందుకు కృషి చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఐ, కాంగ్రెస్ గెలుపుపై సంబరాలు



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపొందడంతో సోమవారం సీపీఐ నాయకులు కెక్ కట్ చేసి సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గడిపె మల్లేశ్ మాట్లాడుతూ సీపీఐ కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి నిర్విరామంగా కృషి చేసిన ప్రతి నాయకునికి, సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించిన కొత్తగూడెం, హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొయడ కొమురయ్య, అయిలేని సంజీవరెడ్డి, గూడ పద్మ, జనగాం రాజు కుమార్, అయిలేని మల్లారెడ్డి ,పోదిల కుమారస్వామి, ఎండి అక్బర్, పుదరి రఘుపతి, పోదిల కనకస్వామి, ఇజ్జగిరి కిష్టయ్య, గుగ్గిల్ల మల్లేశం, పిట్టల ప్రసాద్, కాల్వల ఎల్లయ్య, ఇంద్రాల మల్లయ్య,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకురాల్లు నేలవేణి స్వప్న, పొన్నాల స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నూతన క్లబ్స్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్ సోమ వానజ అధ్వర్యంలో స్థానిక కోటి లింగాల దేవాలయం 250 మంది సభ్యులతో జిల్లా పిఆ ర్‌ఓ దక్షిణామూర్తి దాతగా వనభో జనాల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇంటర్నేషనల్ థర్డ్ వైస్ ప్రెసిడెంట్ బాలగంగాధరశాస్త్రి, ఇంటర్నేషనల్ అడ్వైజర్ రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా నూతనంగా స్ఫూర్తి మరియు భగీరతి అను రెండు క్లబ్స్ లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్స్ అత్మరాములు, వైకుంఠం, అంజయ్య, అంతయ్య, రాజేశ్వర్ రెడ్డి, వైస్ గవర్నర్లు బాలచంద్రం, శివకుమార్, రామచంద్రం, జిల్లా కార్యవర్గము, తదితరులు పాల్గొన్నారు

నామినేటెడ్ పదవులన్నీ రద్దు

- పలువురు రాజీనామా

నవతెలంగాణ- గజ్వేల్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కార్పొరేషన్ చైర్మన్ డపదవులు, నామినేట్ పదవులను రద్దు చేశారు. ముందుగానే నామినేటెడ్ పదవులకు బీఆర్ఎస్ నాయకులు రాజీనామా చేస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రముఖ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి ఎఫ్డిసి చైర్మన్ పదవి కాలం ఇటీవలే ముగిసినట్టు తెలిసింది. ఆయన రాజీనామా చేసినట్లు తెలిసింది. కొండపాక మండలం చెందిన గ్రంథాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్, ఒంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు జహంగీర్, మాదాసు శ్రీనివాస్ కొనసాగుతున్నారు. ఈ పదవులకు రాజీనామా చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. దేవాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు సైతం రాజీనామా చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు నామినేట్ ప్రజలకు చట్టబద్ధత తీసుకొచ్చే అవకాశం ఉందని ముందే తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు రాజీనామా చేస్తున్నారు. ఈ పదవులపై కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గం చెందిన నాయకులు కన్నేసి పెట్టారు.

దామోదర రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన అందోల్ ఎమ్మెల్యేను కలిసామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గాంధీభవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాకు అందోల్ ఎమ్మెల్యే దామోదర రాజనర్సింహను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించామన్నారు. దుబ్బాక నియోజకవర్గ నాయకులు ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, మండల నాయకులు భూస నిరంజన్ రెడ్డి, టిపిసిసి ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని సీహెచ్.నర్సయ్యకు మంజూరు అయిన రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం గ్రామ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాతెల్లి జగన్, మహేందర్, వరిష్, శ్రీధర్ బాబు, నర్సింహులు, సుధాకర్, అజయ్, బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పథకాలు ప్రజలకు అందేలా చూస్తా

- గజ్వేల్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణలో మొదటిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి సూచించిన ప్రభుత్వ పథకాలను గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు అందేలా చూస్తానని గజ్వేల్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అన్నారు. రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రభుత్వ మాత్రం కాంగ్రెస్ ఉన్నందున పూర్తిస్థాయిలో నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి అందేలా ఆరు గ్యారంటీలు ప్రజలకు వినియోగమయ్యేలా చూస్తానని తెలిపారు. ఈ నెల 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పూర్తిస్థాయిలో ప్రభుత్వం పథకాలను అమలుకు ఆదేశిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు రానున్న రోజుల్లో పెద్దపీట వేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటా అన్నారు.

మాజీమంత్రి హరీశ్‌రావును కలిసిన సర్పంచ్



నవతెలంగాణ-తొగుట

మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావును ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ సర్పంచ్ దామ రంచ ప్రతాప్ రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సిద్దిపేట నియోజకవర్గం నుంచి హరీశ్‌రావు ఏడోసారి ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన సందర్భంగా ఆయనను కలిసి అభినం దనలు తెలిపినట్లు చెప్పారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డికి స్థానిక బీఆర్ఎస్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుబాకాంక్షలు తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెలేగా గెలుపొందిన అనంతరం సోమవారం వాకిటి సునీతాలక్ష్మారెడ్డి యాదగిరి గుట్ట లక్ష్మి నృసింహస్వామి దర్శణానికి వెళ్లారు. నియోజక వర్గంలోని గౌతోజిగూడ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్‌తో కలిసి మరి కొంత మంది నాయకులు ఎమ్మెల్యేను కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుబాకాంక్షలు తెలిపారు. తన గెలుపు కోసం కష్ట పడి పనిచేసిన ప్రతి ఒక్కరికి దణ్యావాదాలు తెలిపారు. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉండి ప్రతి ఒక్కరికి సేవ చేసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామితో పాటు మరి కొంత మంది నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని కూరెళ్ల గ్రామానికి చెందిన సింగిల్ విండో ఛైర్మన్ బండారి బాలరాజు తండ్రి బండారి అన్నమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యులను ఫ్యాక్స్ ఛైర్మన్ పేర్యాల దెవేందర్‌రావు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ గాజుల రమేష్, మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, కోహెడ గ్రామశాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి, గ్రామస్థులు గాజుల మల్లయ్య, కోనవేణి రాజు, తదితరులు ఉన్నారు.

ఈటెలకు ఊహించని ఓటమి

- ప్రధాని వచ్చిన దక్కని ఫలితం
- రెండు చోట్ల ఈటెల ఓటమి



నవతెలంగాణ-గజ్వేల్

మాజీ మంత్రి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ రెండు చోట్ల ఊహించని ఓటమి చవిచూశారు. నిన్న మొన్నటి వరకు ఎమ్మెల్యేగా కొనసాగింది. హుజురాబాద్‌లో సెట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండి పోటీ చేసిన ఆయన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి చేతిలో ఓటమి చెందారు. ఇప్పటివరకు ఏడుసార్లు కమలాపురం, హుజురాబాద్ శాసనసభ నుండి పోటీ చేసి ఓటమి ఎరుగని నాయకునిగా పేరుగాంచారు ఈటెల రాజేందర్. ఆయన ఆ స్థానాన్ని నిలబెట్టుకోకుండా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని రాజకీయ కసితో గజ్వేల్ బరిలో నిలిచి సీఎం కేసీఆర్ చేతిలో ఓటమి చెందారు. ఆరుసార్లు బీఆర్ఎస్, ఒక్కసారి ఉప ఎన్నికల్లో బిజెపి తరఫున గెలిచిన ఆయన ఆ స్థానాన్ని కాపాడుకోలేక మిగతా చోట్ల అడుగు పెట్టడంతో ఇక్కడ గజ్వేల్ ప్రజలు, అక్కడ హుజురాబాద్ ప్రజలు ఈటల రాజేందర్ నమ్మలేకపోయారు. దీంతో రెండు చోట్ల ఓటమి తప్పలేదు. గజ్వేల్, హుజురాబాద్ ప్రజలు ఈటల రాజేందర్‌కు మంచి గుణపాఠం చెప్పారని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఇప్పటివరకు ఉన్నది పోయింది రాని స్థానాన్ని కోసం గజ్వేల్కొచ్చి మరింత పరువు తీసుకున్నారని చర్చ జరుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం బీసీ ముఖ్యమంత్రిగా ఈటల రాజేందర్‌ను చేస్తానని గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్ బహిరంగ సభలో రాజేందర్‌ను చూస్తూ ప్రసంగించారు. ప్రధానమంత్రి చెప్పినా గజ్వేల్ ప్రజలు అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని కెసిఆర్‌ని గెలిపించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ బిజెపి అభ్యర్థులు ఓటమి చవిచూశారు. దుబ్బాక గజ్వేల్‌లో మాత్రమే ఓట్లను బిజెపి అభ్యర్థులు రాబట్టుకున్నారు. మిగతా చోట్ల అంతంతగానే ఉన్నది. గజ్వేల్‌లో గెలిస్తే మళ్లీ ఉప ఎన్నికలు వస్తాయని స్థానిక ప్రజలు ఆలోచించినట్లు పరిశీలకులు అంటున్నారు.

తాటి చెట్టు పైనుంచి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం తాడూర్ గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు వడ్లకొండ రంగయ్య వృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి జారి కింద పడగా తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు చికిత్స కోసం సిద్ధిపేటకు తరలించినట్లు సర్పంచ్ నర్ర ప్రేమల మహేందర్‌రెడ్డి సోమ వారం తెలిపారు. గాయపడిన కల్లుగీత కార్మికు డిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని సర్పంచ్ కోరారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం చేయాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీలో దళిత్ మార్చ్ టూ పార్లమెంటు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయ సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బిజెపి విధానాలను మానుకోవాలన్నారు. రాజ్యాంగ బద్ధంగా దళితులు సాధించుకున్న ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, రిజర్వేషన్లను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. భూ సంస్కరణలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎన్ఎడబ్ల్యు జాతీయ నాయకులు మట్టగల్ల వెంకటయ్య,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,టివివియు నాయకులు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

కార్తీక సోమవారం మహాశివుని చిత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-గజ్వేల్

కార్తీక మాసం మహా శివునికి పర్వదిన మాసం పురస్కరించుకుని వినూతనంగా అవాలను ఉపయోగించి మహా శివుని రూపాన్ని భక్తితో అద్భుతంగా చిత్రించి సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ప్రతి సందర్భంలో ఆయన చిత్రాలను ఆవిష్కరిస్తున్నారు.

పేరుగాంచిన సెంటిమెంట్ ఆలయం

- కేసీఆర్, హరీశ్‌రావు, కేపీఆర్ గెలుపు
- అధికారంలోకి రాలేదని నిరాశ



నవతెలంగాణ-నంగునూరు

సెంటిమెంట్ దేవాలయంగా పేరుగాంచిన సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మరో రోజు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి భార్య దర్శించుకున్న విషయం తెలిసిందే. వెంకటేశ్వర స్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలను పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయంలో నామినేషన్ పత్రాలపై మాజీ సీఎం కేసీఆర్ సంతకాలు చేశారు. 1985 నుంచి ఎన్నికల సమయంలో కేసీఆర్ హాజరై పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అదేవిధంగా మాజీ మంత్రి హరీష్ రావు ఏడవసారి నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. ఈ నెల 3న ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో గజ్వేల్ నుంచి కేసీఆర్, సిద్ధిపేట నుంచి హరీశ్‌రావు, దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపొందారు. మూడోసారి అధికారం లోకి రాలేదని నిరాశతో ఉన్నారు.

కొత్త ప్రభాకర్‌రెడ్డి విజయంపై హర్షం



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించడం హర్షణీయమని మిరుదొడ్డి ఎంపీటీసీ సుతారి నరసింహులు, ఆ పార్టీ జిల్లా నాయకుడు గొల్ల రాములు అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేసే కొత్త ప్రభాకర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు రాజా గౌడ్, నాగయ్య గౌడ్, ధర్మారం మల్లయ్య పలువురు పాల్గొన్నారు.

కోదండరాంను మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ జన సమితి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కోదండరాంను సిద్దిపేట టీజేఎస్ నేతలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. తెలంగాణ ఉద్యమకారుడు మలిదశ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నియామకాలు చేపకట్టకపోవడం, నిధులను ఒకే కుటుంబానికి సమకూర్చుకొని దోచుకుందన్నారు. విద్యార్థుల మరణాలకు కారకులైన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కోకన్వీనర్ ప్రవీణ్ యూత్ విభాగ అధ్యక్షులు దుబ్బాక స్వామి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఈవీఎం మిషన్ల గోదాములకు తరలింపు



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ఈవీఎంల రక్షణ చర్యలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సోమవారం పర్యవేక్షించారు. ఇందూరు కళశాలలో నాలుగు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత సోమవారం ఈవీఎం మిషన్లను కలెక్టరేట్ కార్యాలయం పక్కనగల ఎన్నికల సంఘం గోదాం, కొండపాక మార్కెట్ కమిటీ గోదాంలలో భద్రపరిచారు. గోదాములను సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించారు. ఈవీఎం లకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 24/7 గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. లాగ్‌బుక్‌లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రహమాన్ ఉన్నారు.

తుఫాన్ ప్రభావంతో రైతుల్లో ఆందోళన

నవతెలంగాణ-నంగునూరు

తుఫాన్ ప్రభావంతో సోమవారం ఉదయం నుంచే వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం అక్కడక్కడా చినుకులు పడ్డాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యంపై కప్పులు కప్పేందుకు రైతులు ఉరుకులు పరుగులు తీశారు. రోడ్ల మీద ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకోవడానికి తిప్పలు పడ్డారు. కోతకు వచ్చిన వరిపంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ కారణంగా కూరగాయల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు పేర్కొన్నారు. రాగల రెండు మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

దుబ్బాక ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఎంపీగా రెండు సార్లు గెలిచిన కొత్త ప్రభాకర్ రెడ్డి తొలిసారి దుబ్బాక ఎమ్మెల్యేగా గెలుపొందడంతో సోమవారం ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి ర్యాకం శ్రీరాములు పోతారంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో చిట్టాపూర్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ర్యాకం దాస్, సినియర్ నాయకులు మంతురి శ్రీనివాస్ ,నవతు నగేష్, కుమ్మరి మహేష్, జిగిరి నాగరాజు, గొల్ల రాజు, చిగురు బిక్షపతి ,గొల్ల సాయికిషోర్ ,ఇలిటం నాగరాజు ,సిద్దిని సురేష్, చిగురు కనకయ్య, ఎర్రోళ్ల పర్శరాములు తదితరులున్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత కలుగుతుందని పురోహితుడు రాజ పున్నయ్య శర్మ అన్నారు. సోమవారం మిరుదొడ్డి శివారులోని శ్రీ సదానంద ఆశ్రమంలో 40 వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో మిరుదొడ్డి మండలం తో పాటు సిద్దిపేట జిల్లాలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు అన్నదానం చేశారు. మిరుదొడ్డి ఆరేపల్లి లక్ష్మీ నగర్ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన దూల్మిట్ట సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా రాజేశ్వర్ రెడ్డిని దూల్మిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

గెలుపుతో బాధ్యత మరింత పెరిగింది

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత అభివృద్ధి చేస్తానని హామీ..
- వెల్లువెత్తిన అభినందనలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం ఆనందంగా ఉన్నదని.. ఈ విజయం తన బాధ్యతను మరింత పెంచిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ పరిధిలోని వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పలు వురు ఆయన్ను కలిసి సోమవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరింత బాధ్యతతో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ సంక్షేమాన్ని మరింత విస్తృతం చేస్తామన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం దశాబ్ది కాలంలో రూ.9వేల కోట్లతో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి ప్రతీకగా నిలిపా మన్నారు. రాబోయే రోజుల్లోనూ ప్రజల మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభి వృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తామన్నారు. తన విజయానికి సంపూర్ణ సహకారం అందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమా నులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో దాగివున్న సాంప్రదాయ సృజనాత్మకతను పెంపొందించడమే 'పిల్లల పండుగ' లక్ష్యమని కన్వీనర్ డా.ఎ.విజయలక్ష్మి తెలిపారు. శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వ ర్యంలో నిర్వహించనున్న 'జహీరాబాద్ పిల్లల పండుగ-2' పోస్టర్‌ను సభ్యులతో కలిసి ఆమె సోమవారం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లా డుతూ.. ఈనెల 17న జహీరాబాద్ శాంతినగర్‌లోని ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్టు తెలిపారు. పాటలు, శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యం, కథలు చెప్పడం, కథలు రాయటం, మ్యూజిక్, పబ్లిక్ స్పీకింగ్, బెస్ట్ ఫ్రం వేస్ట్, మట్టితో బొమ్మలు చేయడం, ఏకపాత్రాభినయం, ఫాన్సీ డ్రెస్, స్పెల్-బి వంటి ఇరవై రకాల ఈవెంట్స్ నిర్వహిస్తామన్నారు. గతేడాది 54 పాఠశాలల నుంచి 1650 మంది పాల్గొన్నారని.. ఈ యేడు 70 పాఠశాలల నుంచి 2000 మంది పాల్గొనబోతున్నారన్నారు. వివిధ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఆయా రంగాలకు చెందిన నిష్ణాతులు పర్యవేక్షిస్తారన్నారు. పాల్గొన్న వారం దరికీ సర్టిఫికెట్లు, విజేతలకు మెమెంటోలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయో భిలాషులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రామిక విజ్ఞాన కేంద్రం కార్యదర్శి డాక్టర్ కె.శివబాబు, మేనేజింగ్ ట్రస్టీ బి.రాంచందర్, ట్రెజరర్ మహిపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వెంకటేశం, అశోక్ సిర్సి, పూలమ్మ, శ్వేత, ఎస్తేర్ రాణి, రామ చంద్రయ్య టీచర్, వలి టీచర్, యూసు ఫ్ టీచర్, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నైతిక గెలుపు కాంగ్రెస్ పార్టీదే

- ఆర్‌ఓపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తాం
- పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-రామచంద్రాపురం

పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గెలు పొందినప్పటికీ లక్ష ఓట్లు సాధించిన కాంగ్రెస్ పార్టీదే నైతిక విజయం అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రామచంద్రాపురం పట్టణంలో సోమవారం విలేక రులతో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల అధికారులు బాధ్య తారాహిత్యంగా పనిచేశారన్నారు. కౌంటింగ్ కేంద్రంలో 12 నుంచి 18 రౌండ్ల వరకు రిజల్ట్‌ను బయటకు తెలియ జేయలేదన్నారు. పోలింగ్ బూత్ నంబర్ 70, 90, 198 హాలో ఈవీఎంలు సీల్డ్ లేకుండా ఉండడం పట్ల అనుమా నాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయమై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడం శోచనీ యమన్నారు. త్వరలో రిటర్నింగ్ అధికారిపై చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేస్తామని.. ఆయనపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరారని అందుకే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మంథం పట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి చేరేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కృషి చేస్తామని అన్నారు. ఎన్నికల్లో తనకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



'న్యాల్కల్' బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసిన న్యాల్కల్ మండల నాయకులకు, కార్యకర్తకలకు జహీరాబాద్ ఎమ్మె ల్యే మాణిక్‌రావు ధన్యవాదాలు తెలిపారు. మండ లంలోని ఎసఎస్‌వి రెస్టారెంట్‌లో ఎమ్మెల్యే మాణి క్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్‌ను న్యాల్కల్ మండల బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి.. పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తాన ని.. ప్రతీ నిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటాన న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలా ధ్యక్షు డు రవీందర్, మండల నాయకులు భాస్కర్, నర సింహారెడ్డి, పాండురంగారావు పాటిల్, చంద్ర ప్ప, గౌసొద్దీన్, బసవరాజ్ పటేల్, అప్పారావు పాటిల్, రాజ్ కుమార్ తదితరులున్నారు.



చింతా ప్రభాకర్‌కు వెలువెత్తిన అభినందనలు

నవతెలంగాణ-సదాశివపేట

సంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందిన చింతా ప్రభాకర్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, నాయకులు, కార్యకర్తలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బాబా ఫర్నిచర్ యజమాని మహమ్మద్ ఇబ్రహీం, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ మక్సుద్‌లు చింతా ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మటన్ జాంగిర్, నజీబ్, రమేష్, మధు లు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని కలిసిన యాదిరెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫున హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆ పార్టీ సీనియర్ నేత బొల్లారం యాదిరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గాన్ని ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశారని.. ఇకముందు కూడా మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.





నూతన ఎమ్మెల్యేలను సన్మానించిన కార్పొరేటర్లు

నవతెలంగాణ-రామచంద్రాపురం

నూతనంగా ఎమ్మెల్యేలుగా గెలుపొందిన హరీశ్‌రావు, గూడెం మహిపాల్‌రెడ్డిలను రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. భారతినగర్ కార్పొరేటర్ సింధు పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీని కలిసి అభినందనలు తెలిపారు.



భవిష్యత్ కార్యాచరణ పై మాజీ ఎమ్మెల్యే సుదీర్ఘ చర్చ

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ భవిష్యత్ కార్యాచరణ పై మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌తో సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశమయ్యారు. హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం, భవిష్యత్ కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ శాసనసభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి ఆర్డీఓ వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో ని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో పాటు పోటీ చేసి న అభ్యర్థులు.. ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన అధికారులు, ఎన్ని కల్లో పాల్గొన్న అధికారులు, ఓటర్లకూ ధన్యవాదాలు తెలియజేశారు.



బాస్కెట్‌బాల్ జిల్లా టీంలో జిన్నారం విద్యార్థులు

నవతెలంగాణ-జిన్నారం

ఉమ్మడి మెదక్ జిల్లా అండర్-12 ఇంటర్ సబ్ జూనియర్స్ డిస్ట్రిక్ట్ టీముకు మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు 6 మంది ఎంపికైనట్టు ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో ఉపా ధ్యాయులు గాయత్రి, నరహరి బృందంస్పోర్ట్స్ కోచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మంత్రి వర్గంలో 'దామోదర'కు కీలక పదవి

- డిప్యూటీ సీఎం లేదా ఏదైనా మినిస్ట్రీ...
- డీకే శివకుమార్ చర్చలు జరిపిన దామోదర

నవతెలంగాణ-జోగిపేట



తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వంలో.. దామోదర రాజనర్సింహ కీలక పదవి చేపట్టనున్నట్టు తెలుస్తోంది. స్పష్టమైన మెజార్టీ సాధించిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలో ప్రభుత్వ ఏర్పాటుకు సోమవారం తీవ్ర కసరత్తు చేసింది. ఈ నేపథ్యంలో గెలుపొందిన ఎమ్మెల్యేలను హైదరాబాదులోని ఓ హోటల్‌కు పార్టీ అధిష్టానం చేర్చింది. కాగా అందోల్ నుంచి గెలిచిన దామోదర రాజనర్సింహను కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిలు అక్కడికి ఆహ్వానించారు. ఉదయం జరిగిన సీఎల్పీ సమావేశంలో ఏకవాక్య తీర్మానాన్ని ఏఐసీసీకి పంపించారు. గతంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న దామోదర రాజనర్సింహ ఈసారి కూడా తనకు ఎస్సీ రిజర్వుడు కోటాలో ఉపముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వెల్లబుచ్చి నట్టు తెలిసింది. ఉపముఖ్యమంత్రితోపాటు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానం ముందు తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చినట్టు సమాచారం. ఒక దశలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దళితులకు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టాలి అనే వాదన వస్తే మాత్రం అందులో దామోదర రాజనర్సింహకు ప్రాధాన్యత ఉంటుందని పలువురు మేధావులు అంటున్నారు. విద్యావంతుడు, రాజకీయ అనుభవజ్ఞు డిగా దామోదర రాజనర్సింహకు మంచి పేరు ఉంది. సోమవారం రాత్రి సీఎం డిప్యూటీ సీఎం ఇతర మంత్రుల ప్రమాణస్వీకారం ఉంటుందని ఉదయం నుంచి వేచి చూసినా.. అది కాస్త నేటికీ వాయిదా పడిన ట్లు తెలుస్తోంది. అధిష్టాన పెద్దలు కూడా దామోదర రాజనర్సింహకు మంచి పదవి ఇస్తారన్న అభిప్రాయం ఉంది. దామోదర రాజనర్సింహ కూడా తన ప్రయ త్నాలను చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. తెలం గాణ రాష్ట్రంలోని దామోదర రాజనరి ్సంహకు మంచి గుర్తింపు ఉండడం ఆయనకు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు.

హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే మాణిక్‌రావు బృందం



నవతెలంగాణ-జహీరాబాద్

13వేల పైచిలుకు మెజార్టీతో రెండోసారి జహీరాబాద్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాణిక్‌రావు.. తన విజయానికి అహర్నిశలు కృషి చేసిన ఎంపీ బీబీ పాటిల్, టీఎస్ ఐడీసీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌తో కలిసి మాజీ మంత్రి హరీశ్‌రావు ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయంలో కీలకపాత్ర పోషించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎవరూ కూడా అధైర్య పడొద్దని.. కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. జహీరా బాద్ శాసన సభ్యుడిగా మాణిక్‌రావును గెలిపిం చినందుకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు అన్నా రు. ఈ కార్యక్రమంలో గుండప్ప యాదవ్, మహమ్మద్ తంజీం, గోవర్ధన్ రెడ్డి, బాబి, హనుమాన్ జవిత్, నామ రవి కిరణ్, సుభాష్ రెడ్డి ,బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటా



నవతెలంగాణ-జహీరాబాద్

భారీ మెజార్టీతో తన గెలవడానికి కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు, అభిమానులకు, ఓటర్లకు అందరికీ రుణపడి ఉంటానని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. ఆదివారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారిపై పార్టీ కార్యకర్తలు బాణాసంచా పేల్చి.. భాజా భజంత్రీలతో భారీ ఊరేగింపు, ర్యాలీ నిర్వహించారు. పట్టణ ంలోని అతిథి హోటల్ నుంచి ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో టీఎస్ఐడీసీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నరోత్తం, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్త, తన అభిమానులు ఎంతో ఉత్సాహంతో ఎన్నికల్లో పని చేసిచేశారన్నారు. అందరి కృషితోనే భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. కార్యకర్తలెవరూ అధైర్య పడకుండా ఉండాలని.. సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తానన్నారు. అలాగే తానిచ్చిన హామీలను నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణారెడ్డి, మహంకాళి శుభాష్ గుప్తా వైద్యనాథ్, మహమ్మద్ తంజీం, ఖిజర్ యాఫే, ముర్తుజా, యాకోబు, జహంగీర్, అబ్దుల్లా, మోతిరాం, రాములు నేత, యూనుస్, మోహన్ రెడ్డి, శంకర్ రాథోడ్, షీలా రమేష్ ,మాణిక్యమ్మ సరస్వతి రెడ్డి, మంజుల పాల్గొన్నారు.



హైవే రోడ్డుపై హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలి

- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?
- రోడ్డుపై స్థానికుల ఆందోళన

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని రాయిపల్లి(డి) వద్ద గల జాతీయ రహదారి 65పై హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక యువత, గ్రామస్తులు సోమవారం రోడ్డుపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయిపల్లి(డి) మార్గంలో వివిధ గ్రామాలకు వెళ్ళే ప్రయాణికులు, కంపెనీల్లో పనిచేసి కార్మికులు, ఉద్యోగస్తులు, స్కూలు విద్యార్థులతో నిత్యం ఈ రోడ్డు రద్దీగా ఉంటుందన్నారు. అయితే హైమాస్ లైట్లు లేకపోవడంతో.. రాత్రి సమయాల్లో యాక్సిడెంట్‌లు కూడా జరుగుతున్నాయన్నారు. వెంటనే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు స్పందించి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, అయిదాల అలెక్స్, మిదిదొడ్డి నగేష్, మిదిదొడ్డి చిన్న, ద్యావరంపల్లి చిన్న, అయిదాల నిరంజన్, అయిదాల సునీల్, మౌలానా, ఆశ్శు, అయిదాల సీమోన్, రమేష్, మ్యాతరి రాజు, రమేష్, అనిల్, డేవిడ్, లడ్డు, దినకర్, సంపత్, రాబొట్, కళ్ళు ప్రభాకర్, సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.